
# సీఎంను కలిసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్

**దెందులూరు జూన్ 25 నవభూమి** తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి విశేషంగా ఏలూరు జిల్లాతో పాటు చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపుకు విశేషంగా కృషి చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా అమరావతిలో కలిశారు. 1983 నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పార్టీ అభ్యర్థిగా పార్టీ ఎవరిని అభ్యర్థిగా పెట్టిన వారి గెలుపుకు కృషి చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయిలో బలో పేతానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొక్కిరిగడ్డ జయరాజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిశారు. మీలాంటి నిజాయితీగా తెలుగుదేశం పార్టీ కోసం కూటమి గెలుపు కోసం పనిచేసిన నాయకుడుకు తప్పనిసరిగా గౌరవించే విధంగా చూస్తామని కొక్కిరిగడ్డ జయరాజుకు టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. కొక్కిరిగడ్డ జయరాజు పార్టీ కోసం చేసిన కార్యక్రమాలను ముఖ్యమంత్రి పరిశీలించారు మీకు మంచి భవిష్యత్తు ఉండే విధంగా చూస్తానని మరింతగా పార్టీ కోసం పనిచేయాలని చంద్రబాబు నాయుడు చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డి జయరాజుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయరాజుకు సూచించారు



## నా భూమిని నా పక్కరైతు నాకు తెలియకుండా అన్యాయంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు

### నాకు న్యాయం చేయండి మహాప్రభు

### ముడిచర్ల రైతు గోళ్ళ వెంకటేశ్వరరావు వేడుకోలు

### ఏలూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**దెందులూరు జూన్ 25 నవభూమి** తన భూమిని తనకు తెలియకుండా తన పక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఒక రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ ఏలూరు జిల్లా ఎస్పీకి లిఖితపూర్వంగా ఫిర్యాదు చేశారు. బాధిత రైతు గొళ్ళ వెంకటేశ్వర తెలిపిన వివరాల ప్రకారం 1970లో తన తాత తన తండ్రులు కొనుగోలు చేసిన ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ముడిచెర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 98/12 సర్వేనెంబర్ లోని 48 సెంట్లు భూమి పూరా లో ఉన్న 27 సెంట్లు భూమిని తనకు 1బి పాస్ బుక్ అడంగల్ అన్ని గొళ్ళ వెంకటేశ్వరావు అనే నా పేరు నే ఉన్నప్పటికీ నాకు తెలియకుండా నా పక్కరైతు బాల లోకేశ్వరరావు తండ్రి వరప్రసాద్ అనే రైతు తన భూమిని దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించేసుకున్నాడని ఆ భూమి తనదేనని తనకు న్యాయం చేయాలని ఇప్పటికే కోర్టును ఆశ్రయించినప్పటికీ గౌరవ కోర్టు యధాస్థితిని కొనసాగించమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలను దిక్కరించి ఆ భూములో తాను 1970 సంవత్సరం నుంచి ఉంటున్నప్పటికీ అన్ని రికార్డులు నాకు ఉన్న రికార్డులతో పాటు తాను ఇప్పటికీ అదే భూములో కొనసాగుతున్నానని ఆ భూములో రాత్రులు వచ్చి కలుపు మందు పిచికారి చేయించాడని మనుషులు తీసుకువచ్చి పొలం నాదేనని అన్ని రికార్డులు తనకే ఉన్న తనే ఆ భూమిలో ఉన్న తనను కొంతమందిని తీసుకువచ్చి దౌర్జన్యం చేస్తున్నాడని గౌరవ కోర్టు ఆదేశాలను సైతం దిక్కరిస్తున్నారని తనకు పోలీసు వారు న్యాయం చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీకి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు.

## పోతునూరులో వర్షపు మురుగునీరు బయటకు పోయేలా చర్యలు



**దెందులూరు జూన్ 25 నవభూమి** పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలో వర్షపునీరు ఇళ్లలో వాడకం మురుగునీరు రోడ్లపై నిలవ ఉండకుండా వెళ్లే విధంగా టిడిపి నాయకులు చర్యలు తీసుకున్నారు. పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్, టిడిపి ఉండ్రాజవరం నాయకులు యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు,నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు పనులను టిడిపి నాయకులు పరిశీలించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు తలారి దన్యకుమార్ , పార్టీ కీలక నాయకులు జక్కుల ఆశాబాబు , బీసీ సెల్ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు,గ్రామ పార్టీ కార్యదర్శి తోట సురేష్, రైతు సంఘం నాయకులు గండి రాజా, తెలుగు యువత అధ్యక్షులు పెట్ట బాలు, టిడిపి నాయకులు బిళ్ల వీర్రాజు, ఆగుల్ల నాగు, తెలుగు యువత నాయకులు ఎర్నాటి పండు, పార్టీ సీనియర్ నాయకులు అప్పారావు, గంజి సురేష్, షిఫ్ట్ ఆపరేటర్ రమేష్, పలువురు నాయకులు

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అందరూ దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి

### భీమడోలు పంచాయతీ కార్యదర్శి

### కాకి వెంకటలక్ష్మి తనుజా





**దెందులూరు జూన్ 25 నవభూమి** వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో భీమడోలు పంచాయతీ పరిధిలో ప్రజలందరూ తప్పనిసరిగా వారి ఇంటి చుట్టూ మురుగునీరు నిలవ లేకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా కుట్టకుండా చర్యలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజా అన్నారు. భీమడోలు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం వలన నిలిచిపోయిన వర్షం నీరు మురుగునీటిని నిలువ లేకుండా తీసుకునే చర్యలను బుధవారం భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజా పరిశీలించారు. ప్రతి ఒక్కరు పంచాయతీకి చెల్లించవలసిన అన్ని అన్ని పన్నులను సక్రమంగా చెల్లించి పంచాయతీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని భీమడోలు పంచాయతీ పరిధిలోని అందరి సహాయ సహకారాలతో ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు తోపాటు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మరియు అధికారులు పంచాయతీ అందరి సహాయ సహకారాలతో ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు చిత్త శుద్ధితో కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజా అన్నారు



### లింగారావు గూడెంలో ప్రజలకు

# అవగాహన కార్యక్రమం





**దెందులూరు జూన్ 25 నవభూమి** ప్రజలు చలి జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని చలితో కూడుకున్న జ్వరం మలేరియా కావచ్చని అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని మలేరియా జ్వరాలు వర్షాకాలంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు మలేరియా జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పి ఎస్ ఎస్ ప్రసాద్ సూచించారు" మలేరియా నివారణ మసోస్తవ" కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి లింగారావు గూడెం లో ప్రజలకు మలేరియా జ్వరాల పట్ల, తీసుకోవలసిన జాగ్రత్త పట్ల అవగాహన కల్పిస్తూ మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మన గృహాలు గృహ పరిసరాలు ఉండే మంచినీటి నిలవ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పరచుకుని అక్కడే వృద్ధి చెంది డెంగ్యూ దోమ పగటిపూట, మలేరియా దోమ రాత్రిపూట కుట్టి మనకు అనేకమైన అంటు రోగాలు అంటించే చిన్న కీటకమని దోమల నిర్మూలన మనతోనే సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాన్ని కడిగి మూతలు పెట్టుకోవాలని ముఖ్యంగా డ్రమ్ములు నీళ్ల తొట్టెలు పై మూతలు పెట్టాలని కొబ్బరి బొండాలు ఫ్లవర్ వాసులు పూల కుండీలు ఫ్రిడ్జ్ వెనక బాక్స్ ఎయిర్ కూలర్స్ రుబ్బురోలు వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు ఎక్కువ రోజులు వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సాయంత్రం పూట కిటికీలు వేసుకొని వేపాకుతో పొగ వేయాలని , జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశా కార్యకర్తను ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని ఆరోగ్య కేంద్రాల్లో డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా చేస్తారని చూసించారు అనంతరం ర్యాలీ నిర్వహించి "మలేరియా అంతం మనతోనే ", దోమల నిర్మూలన మనందరి బాధ్యత ", ఫ్రైడే డ్రై డే " మొదలగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేశ్వరి ఆరోగ్య విస్తరణాధికారి ఉమామహేశ్వరరావు హెల్త్ సూపర్వైజర్ శేషావతారం మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు నాగమణి,రత్నకుమారి ఆశా కార్యకర్తలు, %మీాన్విూ% లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా

# అధికారులు చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, జూన్ 25 నవభూమి బ్యూరో** షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఎంత లక్ష్యం ఇచ్చారు, ఈ ఏడాది కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించాలని, దానిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను ఎస్సీ లబ్ధిదారులకు లక్ష్యం మేరకు ఇవ్వాలని, స్త్రీ నిధి కింద మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద అన్ని పథకాలను అమలు చేసి దేశస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఈజిపి రుణాలకు సంబంధించి యూనియన్ బ్యాంక్ పరిధిలో సక్రమంగా మంజూరు చేయడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా జీఎం డిఐసి మానిటర్ చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లను పూర్తి స్థాయిలో వచ్చేలా చూసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పీ సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి భరోసా

- అనంతపురం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో
- వైద్యఆరోగ్యశాఖ చేపట్టిన కసరత్తు



**అనంతపురం జూన్ 25 నవభూమి** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు ఆర్ బి ఎస్ కే నిర్వహణలో ముందుకు సాగుతున్నాయి. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోంది. సమగ్ర ఆరోగ్యపరిశీలన, స్క్రీనింగ్, ప్రాథమిక చికిత్సలు తదుపరి అవసరమైన వారికి రిఫరల్ కార్యక్రమం ద్వారా ఎం ఓ యు ద్వారా ఖరీదైన మెడికల్ మరియు శాస్త్ర చికిత్సలు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా సేవలను అందిస్తూ చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇందులో సెకండరీ హెల్త్ , డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి వివిధ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తిబాధ్యతతో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో 0%-%18 ఏళ్ల వయస్సులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన సమస్యలకు డి ఈ ఐ సీ ప్రత్యేక వైద్య కేంద్రాలు పి ఓ యు ద్వారా చికిత్స అందిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా పుట్టుకతో వచ్చే లోపాలు ,పోషకాహార లోపాలు, వ్యాధులు శరీర ఎదుగుదలలో వచ్చు లోపాలు దంత సమస్యలు మరియు కంటి చూపు లోపాలు మొదలైనవి గుర్తించి తగిన వైద్యం అందిస్తున్నారు. దాదాపు 343470 లక్షల మందికి పరీక్షలు:అనంతపురం జిల్లాలో ఇప్పటికే 343470 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సకు తరలించారు. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. వైద్య బృందాలు స్కూళ్లు, అంగన్వాడీలను సందర్శించి ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేస్తున్నాయి. అనంతపురం జిల్లాలో లక్ష్యాలు: లెక్కల్లో ఇలా:ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:51పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:25 మొబైల్ మెడికల్ యూనిట్లు:3లి జిల్లా త్వరిత చికిత్స కేంద్రం 1లి అంగన్వాడి కేంద్రాలు: 2302లి పరీక్షించిన పిల్లలు:121778 అంగన్వాడి కేంద్రాలలో – మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 397లి ప్రభుత్వ పాఠశాలలు:1746 పరీక్షించిన విద్యార్థులు:221692 ప్రభుత్వ పాఠశాలల్లో – మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 1,243ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి, ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలతోపాటు తగిన మార్గదర్శకాలు పాటిస్తూ అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ఆర్ బి ఎస్ కే విజయవంతంగా అమలవుతోంది.



## పెద్దపంజాణి మండల తహసిల్దార్‌గా: బి హనుమంతు







**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ జూన్ 25** పెద్దపంజాణి మండల తహసీల్దార్‌గా హనుమంతు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో చౌడేపల్లి తహసిల్దార్ పనిచేసి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో మండలంలో రెవెన్యూ సమస్యలను గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. పాఠశాలలకు కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు అవసరమైన కుల,ఆదాయ మొదలగు ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందించాలని,సమయం ఉందని నిర్లక్ష్యం వహించవద్దని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు సహకరించాలని సమస్య ఉంటే నేరుగా తెలియజేయవచ్చని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసిన అనిల్ కుమార్ రెడ్డి డిప్యూటీ తహసీల్దారుగా పలమనేరుకు బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ హనుమంతు ను అలాగే బదిలీ అయిన అనిల్ కుమార్ రెడ్డిని గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది దుశ్యాలతో పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యుగేష్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్,గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆచారి, వీఆర్వోలు క్రిష్ణంరాజు,సుజాత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే సహకారంతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



**దెందులూరు జూన్ 25 నవభూమి** గాలాయగూడెం గ్రామపంచాయతీ గాలాయగూడెం ఎస్సీ ఏరియాలో మంచినీరు బోర్ మోటరు రిపేరు మరియు గత 20 సంవత్సరాలుగా మోటర్ సెక్షన్ పైపులు పూర్తిగా బెజ్జాలు పడిపోయి వాటర్ కూడా పైకి రాని పక్షంలో ఆ ఏరియాలోని ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతుంటే గౌరవ శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా వారి ఆదేశాల మేరకు తక్షణమే స్పందించి మోటారు రిపేరు చేయించి ఆ పాత పైపులు మార్చి నూతనంగా గోదావరి హెచ్ డి పి పైపు ఏర్పాటు చేయించి ఆ ఏరియా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా గ్రామ సచివాలయ అధికారులతో మాట్లాడి దగ్గరుండి బోరు మరమ్మత్తులు చేయించిన దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ శ్రీ మద్దాల దయానంద రాజు ( బుల్లిబాబు), 73వ బూత్ కన్వీనర్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శ్రీకాకొల్లు నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, సమాచార హక్కు చట్టం(%=×%) రాష్ట్ర కార్యదర్శి మట్ట వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్లు ఉప్పాటి మహేష్, దర్శనపు గంగరాజు మరియు గాలాయగూడెం గ్రామపంచాయతీ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని



**దెందులూరు జూన్ 25 నవభూమి** తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కేసులు నమోదు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ రోజు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా తో కలిసి ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు పార్టీ పరిస్థితులను జగన్మోహన్ రెడ్డికి వివరించారు ఈ సందర్భం గా ఏలూరు జిల్లా లో యువత పోరు కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించడం పట్ల కామిరెడ్డి నాని గారిని జగన్ గారు అభినందించడం జరిగింది. నాని అన్న పై ఉన్న కేసులు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేయాలని తాను అండగా ఉంటాను అని జగన్ అన్న నాని అన్న కు భరోసా ఇవ్వడం జరిగింది.



# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

**ఎమ్మిగనూరు, జూన్ 25 (నవభూమి ):** గోనెగండ్ల మండల కేంద్రంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాయిన్ పర్వీన్,ను విధులు నుంచి తొలగించాలి అని ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ లు రాష్ట్ర కార్యదర్శులు రఘునాథ్, ఆఫ్రిది లు స్థానిక ఎమ్ ఈ ఓ -1 రామాంజనేయులు కి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి అడ్మిషన్స్ కోరుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించగా అందులో అధిక మార్కులు తో విద్యార్థులు పాస్ అవ్వగా వారికీ సీట్లు కేటాయించకుండా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులుకీ సీట్లు ఇవ్వడం జరిగింది అని, దీన్నీ బట్టి తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల తల్లితండ్రులు నుంచి ముడుపులు తీసుకునట్లు అర్థమవుతుంది. అలాగే మిగతా తరగతులు విద్యార్థుల అడ్మిషన్స్ ను తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులుకు సీట్లు ఇస్తుంది.అలాగే ఆ స్కూల్ లో గత వారం క్రితం ఫుడ్ పాయిజన్ అయి 6 మంది విద్యార్థులు కీ అస్వస్థత గురయ్యారని, డాక్టర్స్ గారిని సంప్రదించి వారిని వివరాలు అడగాగా చెడిపోయినా కోడి గుడ్లు తినడం తో విద్యార్థుల అస్వస్థత గురయ్యారు అని తెలిపారు. ఈ విషయం పై ఉన్నత అధికారులు దృష్టి సారించి విచారణ జరిపించి విద్యార్థులు కీ న్యాయం చేయాలి అని అన్నారు. అనంతరం ఎమ్ ఈ ఓ గారు సానుకూలంగా స్పందించి డి ఈ ఓ గారికి తెలుపుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నవాజ్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై భాగ్యరాజ్ పేస్ వాష్ అండ్ గో కార్యక్రమం

### వెదుళ్ళపల్లిలో ఎస్సై భాగ్యరాజ్ ప్రత్యేక డ్రైవ్



**బాపట్ల - నవభూమి :** హైవేలపై రోడ్డు ప్రమాదాలను నివారించే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు రూరల్ సీఐ హరికృష్ణ నేతృత్వంలో వెదుళ్లపల్లి ఎస్సై భాగ్యరాజ్ వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రులు వాహనదారులకు పేస్ వాష్ అండ్ గో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుకున్న వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. దీంతో నిద్రమత్తు వదులుతుందని ప్రమాదాలు నివారణకు దోహదపడుతుందని ఎస్సై తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలని వారి కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని ప్రమాదాలను నివారించాలని కోరుతూ పోలీసులు డ్రైవర్లకు సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమదాలకు గురి కావద్దని సూచించారు. ఇంటి దగ్గర కుటుంబీకులు మన కోసం ఎదురు చూస్తు ఉంటారనే విషయం ప్రతి డ్రైవర్ గుర్తించుకోవాలని సూచించారు. పరిమిత వేగంతో వాహనం నడపటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు.

## గొటివాడ అగ్రహారంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం



**మాడుగుల జూన్ 26 నవభూమి:** మండలం లోని గొటివాడ అగ్రహారం గ్రామంలో మంగళవారం రాత్రి బీజేపి స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు.గ్రామ బీజేపి అధ్యక్షులు గోకాడ ఆధ్వర్యం లో ఈ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పార్టీ లీగల్ కన్వీనర్ శ్రీనాధు ప్రసాద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా సుపరిపాలన , పేదల సంక్షేమానికి , 11 ఏళ్లుగా దేశ భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.అనంతరం 11 ఏళ్ల లో అమలు చేసిన అద్భుతమైన ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ బీజేపీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నట్టల నివారణ మందులు పంపిణీ



**మాడుగుల జూన్ 26 నవభూమి :** మండలం లోని అన్ని గ్రామాల్లో నేటి నుంచి జూలై 10 వ తేది వరకు గొర్రెలు మేకల కు నట్టల నివారణ మందులు ఉచితం గా పంపిణీ చేస్తున్నట్లు పశు వైద్య శాల సహాయక సంచాలకులు డాక్టర్. వీ.చిట్టి నాయుడు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు మేకలు పెంపకం దారులు మీ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో పశు సంవర్ధక సహాయకులను కానీ , పశు వైద్య శాల ను గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అవకాశాన్ని మేకలు గొర్రెలు పెంపకం దారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బీసీ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా కే.మధు నియామకం

**ఉరవకొండ టౌన్ జూన్ 25 (నవభూమి:)** ఉరవకొండ లో జరిగినటువంటి బీసీ విద్యార్థి ఫెడరేషన్ 12 వ మహాసభలలో రాష్ట్ర అధ్యక్షులు సాకినరేష్ పాల్గొన్నారు.సాకే నరేష్ మాట్లాడుతూ కార్పొరేటు ప్రైవేట్ విద్యాసంస్థల్లో దోపిడీ అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు దోపిడీని అరికట్టాలని తెలియజేస్తూ నూతన కార్యదర్శులు ఎన్నికైన కె.మధు విద్యార్థుల కోసం రాజలేని పోరాటం చేయాలని తెలియజేశారు.నూతన జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులకు జిల్లా నూతన కార్యదర్శి కికృతజ్ఞతలు తెలియజేశారు.



# సింగయ్య మరణం

# ముమ్మాటికి జగన్ చేసిన హత్యే

- ఒక దళితున్ని బలి తీసుకొని మళ్లీ బుకాయిస్తున్నాడు
- జగన్‌కు అసలు నైతిక విలువలు ఉన్నాయా
- అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం
- జగన్‌పై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్న దగ్గుపాటి

**అనంతపురం జూన్ 25 నవభూమి బ్యూరో** పల్నాడు జిల్లాలో జరిగిన సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యేనని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సింగయ్య మృతి విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉనికి కోసం బల ప్రదర్శనలు చేస్తూ రాష్ట్రంలో సొంత పార్టీ కార్యకర్తలను కూడా జగన్ బలి తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అనుమతులు లేవని ముందే చెప్పినప్పటికీ వినకుండా ఏదో ఒక అలజడి సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడు జిల్లాలో జగన్ కు కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని కానీ ఆయన ఇతర ప్రాంతాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి ఒక బల ప్రదర్శనకు దిగారన్నారు. అనుమతులు లేకుండా వేలమందితో ర్యాలీ చేశారని దాని ఫలితంగానే జగన్ వాహనం కింద సింగయ్య పడ్డారన్నారు. తాను చేసిన తప్పు ఒప్పుకోకుండా ప్రభుత్వంతో పాటు పోలీసుల మీద బురద జల్లుతున్నారన్నారు. 679 మంది పోలీసులను జగన్ పర్యటనలో బందోబస్తుకు పెట్టారన్నారు. బెట్టింగులు కట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారంటే జగన్ ను ఏమనాలో తెలియడం లేదన్నారు. ఆయనకు ఎక్కడ శవం కనిపిస్తే అక్కడ వాలిపోతారని దాన్ని రాజకీయం చేసేందుకు ఎన్నో కుట్రలు పన్నుతారని దగ్గుపాటి విమర్శలు చేశారు. జగన్ హయాంలో దళితులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు సింగయ్య లాంటి దళిత సోదరుడు మరణిస్తే దానికి నైతిక బాధ్యత వహించకుండా బుకాయిస్తున్నాడన్నారు. గతంలో పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పర్యటనలను ఏ విధంగా అడ్డుకున్నారో ప్రజలంతా చూశారన్నారు. సింగయ్య మృతిని జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.




# గ్రామాలు అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుంది

**అనంతపురం జూన్ 25 నవభూమి** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి భవనం నందు"స్థానిక పాలనలో మహిళా సాధికారత గ్రామీణాభివృద్ధి దిశగా మార్పు" నేపథ్యంతో గ్రామ పంచాయితీ మహిళా సర్పంచులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మెదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం సభను ఉద్దేశించి జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామాలే దేశ పట్టు కొమ్మలు అని చెప్పారు, మరి అలాంటి గ్రామ పంచాయితీలకు ప్రథమ పౌరునిగా, గ్రామ పంచాయుతీ అధ్యక్షులుగా ప్రజల చేత ప్రజాస్వామికంగా ఎన్నికైన సర్పంచుల పాత్ర చాలా కీలకం, అలాంటి సర్పంచులలో మహిళలకు రాజ్యాంగ పరంగా సమాన అవకాశాలు కల్పించడం, అలాంటి అవకాశాలని ఈ రోజు అన్ని రంగాలలో మహిళలు అందిపుచ్చుకోవడం మరి ముఖ్యంగా రాజకీయ రంగంలో ఇంతమంది ప్రజా ప్రతినిధులుగా, తమ గ్రామాన్ని, మండలాన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, అభివృద్ధికి తమవంతు కృషి చేయడం ఒక మహిళగా చాలా గర్వపడుతున్నాను. మరి ఈ వ్యవస్థ మనకు అందించిన అవకాశాన్ని ప్రతి ఒక్క సర్పంచు సద్వినియోగం చేసుకుని, ఎవరికీ అందించిన విధులను, నిధులను గ్రామ అభివృద్ధి కి సమర్ధవంతంగా వినియోగించుకుని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను పొందాలని తెలియజేస్తూ, అలాగే ప్రతి ఒక్కరూ వారి సంభందిత గ్రామ పంచాయితీ పరిధులలో మొక్కలను నాటి, నాటించి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.శివశంకర్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు డిప్యూటి యం.పి.డి.ఓ లు మహిళా సర్పంచులు , అధికారులు పాల్గొనారు.







## బీజేపీ ఎంఎల్ఏపై

# బీజేపీ సర్పంచు ఎస్‌సీ కేసు?


- వకల్తా పుచ్చుకున్న వకీల్‌సాబ్ బీజేపీ!
- ఎస్‌సీ కమిషన్‌లో ఫిర్యాదు
- మేసా డేవిడ్, రీజినల్ కో ఆర్డినేటర్
- తెదేపా నాయకురాలికీ ఎస్.సీ. సెగ



**ఆదోని,జూన్25(నవభూమి ప్రతినిధి):** సంచలన రాజకీయాలకు మారుపేరు ఆదోని! ఇక్కడ ఉన్నది కూటమి. ఈ కూటమిలోనే పొలిటికల్ ఎలుకలు.. లుకలుకలు!! బయటి ప్రపంచానికి చూపుకునేందుకు కూటమిలో ఐక్యత. కానీ లోపల మాత్రం అనైక్యత..ఒకరి మీద ఒకరు కన్నెర్ర!! తెలుగుదేశంలోనే రెండు మూడు కుంపట్లు. ఎప్పుడు మండుతాయో ఎవరికీ తెలియదు. కానీ ఒక్కసారిగా భగ్గుమంటాయి. మళ్లీ చల్లబడతాయి. ఇది జగమెరిగిన సత్యం.ఇన్నాళ్లు తెలుగుదేశం పార్టీలోనే అనుకున్నారు అందరూ! ఇప్పుడు బీజేపీలో కూడా వేర్వేరు కుంపట్లు మండుతున్నాయా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కారణం బీజేపీకి చెందిన ఆదోని ఎంఎల్ఏ పార్థసారథిపైన ఎస్.సీ. అట్రాసిటీ కేసు నమోదుకు రంగం సిద్ధం అవుతోంది. ఎంఎల్ఏ ఒక్కరి మీదనే కాదు... ఎంఎలఏతో పాటు తెలుగుదేశంకు చెందిన నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మ మీద కూడా ఎస్సీ కేసు నమోదుకు రంగం సిద్ధం అవుతోంది. సరే ఇంతకీ కేసు నమోదు చేస్తున్నది ఎవరు? వారి తరపున వకల్తా పుచ్చుకున్న వకీల్‌సాబ్ ఎవరు? కేసు ఫయిల్ చేస్తున్నది బీజేపీకి చెందిన ధణాపురం గ్రామసర్పంచ్ చంద్రశేఖర! వకల్తా పుచ్చుకున్న వకీల్ సాబ్ బీజేపీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు, హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తమ రెడ్డి!! ఇదే అందరికీ విడ్డూరంగా ఉంది. బీజేపీ ఎంఎల్ఏ మీద బీజేపీ సర్పంచ్ అట్రాసిటీ కేసు..వాదిస్తున్నది బీజేపీ వకీల్‌సాబ్ బి.పురుషోత్తమ రెడ్డి. ఇదెక్కడి విడ్డూరమంటూ అన్ని రాజకీయ శిబిరాలలో అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. మనకు చెవిలో పువ్వు కాదు కదా అంటూ సెటయిర్లు వేసుకుంటున్నారు.ఇంతకూ కేసు పూర్వపరాలు ఏంటీ? ఆదోని మండలం ధణాపురం గ్రామంలో ఈ నెల 16వ తేదీన ఊరి గుడి కట్ట మీద "ప్రజలతో పార్థసారథి" అనే కార్యక్రమం జరుగుతోంది. గుడి కట్ట మీద ఎంఎల్ఏ పార్థసారథితో పాటు తెదేపా నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మతో పాటు సీనియర్ నాయకులు నిలబడి ఉండగా మరి కొందరు గుడి కట్ట మీద కూర్చున్నారు. ఐతే దూరంగా నిలబడి ఉన్న ఆ ఊరి సర్పంచ్ చంద్రశేఖర్‌ను గమనించిన ఎంఎల్ఏ పార్థసారథి దగ్గరకు రావాల్సిందిగా కోరారు. రావడానికి సర్పంచు సంశయిస్తుండటంతో ఎంఎల్ఏతో గుడిసె క్రిష్ణమ్మ మాట్లాడుతూ ఆయన ఎస్సీ అని చెప్పడం.. క్రిష్టియనా.. ఎస్సీనా.. అని మళ్లీ ఎంఎల్ఏ అడగటం.. ఎస్సీ అని గుడిసె క్రిష్ణమ్మ స్పష్టంగా చెప్పడం జరిగింది. ఐతే వచ్చి కాళ్ల వద్ద కూర్చోమని ఎంఎల్ఏ చెప్పడం జరిగింది. దీంతో ఒక్కసారిగా దళితులంతా రగిలిపోయారు. ఒక దళిత సర్పంచును ఇంత ఘోరంగా అవమానిస్తారా? అంటూ దళిత మంటలు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి. ఎక్కడి కక్కడ దళిత సంఘాలు కన్నెర్ర చేసాయి. ఆదోని పట్టణంలో దాదాపు ఐదు వందల మంది దళితులు ఎంఎల్ఏకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇస్వీ పోలీసు స్టేషన్‌లో ఎంఎల్ఏపార్థసారథి మీద సర్పంచు చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సీఐ నల్లప్ప ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడంతో దళితులంతా కలసి మూడు వాహనాల్లో బుధవారం హైద్రాబాద్‌లో ఉన్న బీజేపీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు, హైకోర్టు సీనియర్ న్యాయవాది అయిన బి.పురుషోత్తమ రెడ్డిని కలిసారు. ఈ నేపథ్యంలో నవభూమి ప్రతినిధి మేసా డేవిడ్ వకీల్‌సాబ్‌ను అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ కచ్చితంగా ఇది దళితులకు జరిగిన అవమానం నన్నారు. కచ్చితంగా కేసు నమోదు చేయగలినదే నన్నారు. ఎంఎల్ఏ బీజేపీకి చెందిన వారే.. సర్పంచ్ బీజేపీకి చెందిన వారే .. వకాల్తా పుచ్చుకున్న మీరూ బీజేపీ వారే కదా .. పార్టీకి నష్టం కాదా అని మేసా డేవిడ్ ప్రశ్నకు ఆయన సమాధానంగా మాట్లాడుతూ.. ముందు తాను ప్లీడర్‌నని.. తర్వాతనే తాను లీడర్‌నని చెప్పుకొచ్చారు. ఇతర పార్టీలలో సర్పంచు మనుగడ లేకనే బీజేపీ పార్టీలో చేరితే అక్కడ కూడా తనకు అవమానం జరిగితే ఆయన ఎక్కడికి వెళ్లాలో తెలియక తనతో పాటు దళితులందరూ ఎంతో నమ్మకంతో తన దగ్గరకు వచ్చినప్పుడు వారికి న్యాయం చేయాలా?వద్దా?అంటూ ఆయన ప్రశ్నించారు.. సంఘటన జరిగిన వెంటనే తన తప్పు తెలుసుకుని ఎంఎల్ఏ పార్థ సారథి క్షమాపణలు చెప్పారు కదా? అంతే కాకుండా ఎన్నియినా వెంటనే మున్సిపల్ కార్మికులలో దళితుల కాళ్లను కూడా ఎంఎల్ఏస్థాయిలో కడిగానని ఎంఎల్ఏ అంటున్నారు? మరి దీనికేమంటారు అంటే ఇప్పుడు "అడుసు తొక్కనేల..కాలు కడగనేల?.." అంటూ ప్రశ్నించారు. దీని వెనుక పొలిటికలర్ కలరింగ్ ఉందా? అని ప్రశ్నించినప్పుడు ఒకరికి జరిగిన అవమానానికి రంగులు అద్దాల్సిన అవసరం ఏముంది? వారు బాధితులు..నేను ప్లీడర్‌ను. నన్ను నమ్మి నా దగ్గరకు వచ్చారు. అంతే! ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయక పోవడం దారుణం. కచ్చితంగా ఢిల్లీలో ఉన్న ఎస్.సీ. కమిషన్‌లో ఫిర్యాదు చేయిస్తాను అంటూ జవాబు ఇచ్చారు. ఏది ఏమయినా ఎంఎల్ఏ పార్థసారథి మీద, తెదేపా నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మ మీద అట్రాసిటీ కేసులు నమోదయితే సంచలనమే! కాగా కర్త, కర్మ, క్రియ ముగ్గురూ బీజేకి చెందిన వారు కావడం కాస్త ఆసక్తికరం..కొందరికి వినోదం!!








## హక్కులను అణచివేయటమే లక్ష్యంగా ఆనాడు దేశంలో ఎమర్జెన్సీ విధించారు



**దెందులూరు జూన్ 25 నవభూమి** దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి, పౌరుల ప్రాథమిక హక్కులను అణచివేయటమే లక్ష్యంగా ఆనాడు దేశంలో ఎమర్జెన్సీ విధించారు - అటువంటి చీకటి దినాలు ప్రజాస్వామ్యం లో మరోసారి పునరావృతం కాకూడదని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు.ఏలూరులోనీ %ఐజమీ% కన్వెషన్ లో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన "చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు" సెమినార్ లో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి చంటి, కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి భాజపా కూటమి సభ్యులు పాల్గొన్నారు

## నాటు సారా రహిత జిల్లాగా బాపట్ల నిలిచింది

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి






**బాపట్ల - నవభూమి :**నాటు సారా రహిత జిల్లాగా బాపట్ల నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన కమిటీ జిల్లా స్థాయి సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఈ సందర్భంగా రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. నాటు సారా ఉత్పత్తిని బాపట్ల జిల్లాలో పూర్తిగా అరికట్టామని జిల్లా కలెక్టర్ చెప్పారు. నవోదయం 2.0 కింద నాటు సారా నిర్మూలనపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నవోదయం 2.0 ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు గడిచిన రెండు నెలల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి 5,240 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామస్థాయి, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కమిటీలు నియమించామన్నారు. కమిటీలు సమర్థంగా పనిచేయడంతోనే 17 గ్రామాలలో నాటుసారా తయారుచేసే వ్యక్తులను గుర్తించామన్నారు. 42 కేసులు నమోదు చేశామన్నారు. 34 మందికి పునరావాస కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. 64 మందిని బైండోవర్ చేశామన్నారు. బైండోవర్ చేసిన వారిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు దత్తత తీసుకున్నారన్నారు. వారిలో సత్ప్రవర్తన వచ్చేవరకు నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో నాటు సారాను పూర్తిగా అరికట్టడంపై అధికారులను అభినందించారు. ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. గ్రామాలలో కమిటీలు బాగా పనిచేయాలని సూచించారు. నాటు సారా ఉత్పత్తి లేని జిల్లాగా బాపట్లను చేయడానికి అధికారులు ఎంతో కృషి చేశారని వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన పలు సూచనలు చేశారు. నాటు సారా రహిత జిల్లాగా బాపట్లను చేయడమే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేశారని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ హేమంత్ నాగరాజు తెలిపారు. బాపట్ల, చీరాల, రేపల్లె, నగరం మండలాలలో నాటు సారా ఉత్పత్తి గతంలో జరిగేదని చెప్పారు. నాటు సారా నియంత్రణకు సమగ్ర ప్రణాళికతో అధికారులు చేసిన కృషిని అభినందించార ఈ సమావేశంలో రహిత జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో గ్రేడ్ వన్ చల్లపల్లి వీఆర్వో



**అమలాపురం. జూన్25.( నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తంలో చల్లపల్లి గ్రామ విఆర్ ఓ ఏసీబీ కి చిక్కాడు .అధికారులు విచారణ చేపట్టారు.ఉప్పలగుప్తం మండలంలో చల్లపల్లిలో గ్రేడ్ వన్ వీఆర్వో గా పనిచేస్తున్న.పి శ్రీమన్నారాయణ రైతులు ఫోన్ పే ద్వారా సమర్పించిన లంచాలపై విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరు రైతులు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారము ఏసీబీ అధికారులు ట్రాప్ చేశారు. చల్లపల్లి గ్రామంలోని పనిచేస్తున్న . వీఆర్వో పరసా శ్రీమన్నారాయణ. ఇతను. మ్యుటేషన్ పట్టాదార్ పాస్ బుక్ అండ్ టైటిల్ డిడి జారీ విషయంలో మేకల సోమేశ్వరి సత్య శ్రీరామ్ సన్నాఫ్ సత్యనారాయణ అనే రైతు వద్ద 20000 ఇస్తే చేస్తామని . డిమాండ్తో ఆ రైతు ఏసీబీ నాశ్రయించగా బుధవారం 20000తో రెడ్ హ్యాండెడ్ గా చామంతి కుర్రు గ్రామంలోని తన నివాసంలో ఫిర్యాదుదారుల నుండి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు ఇంకా చర్యలు కొనసాగుతూ ఉన్నాయి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కార్మికుల తొలగింపుపై నిరసన



**రణస్థలం, నవభూమి:-** పైడిభీమవరం పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేట్ కెమికల్ పరిశ్రమలో పనిచేస్తున్న 11 మంది కార్మికులను తొలగించడంపై ఆ పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికులంతా మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొల గించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నఫలంగా తీసేయడంతో తామం తా వీధినపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే పరిశ్రమ నష్టాల్లో ఉంద ని యాజమాన్యం చెబుతుందన్నారు. ఈ విషయమైన పరిశ్రమ యజమాని బి.లక్ష్మణ రావు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల వల్ల పరిశ్రమ నష్టాల్లో ఉందని, అందువల్ల ఏడుగురు కార్మికులను తొలంచినట్టు తెలిపారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ అజయ్ కార్తికేయ్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. అక్కడి పరిస్థితి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. యాజమాన్యాలు కార్మిక చట్టాలు కచ్చితంగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కాగా ఐదేళ్ల కిందట ఏర్పాటైన ఈ పరిశ్రమలో 70 మంది వరకు ఉపాధి పొందుతున్నారు.

## 27నఎక్సైజ్ కేసులోని వాహనాల వేలం



**ఉరవకొండ టౌన్ జూన్ 25 (నవభూమి)** ఉరవకొండ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు ఎక్సైజ్ కేసులలో పట్టుబడి ప్రభుత్వానికి జప్తు కాబడిన 10 ద్విచక్ర వాహనాలు మరియు ఒక టాటా సుమో వాహనాలకు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ నందు ఈ నెల 27వ తేదీన శుక్రవారం వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఆర్, రవిచంద్రతెలిపారు. అనంతపురం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గల వారు 27. తేదీన ఉదయం 10.00 గంటలకు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఆధార్ కాపీ, పాన్ కాపీ తో హాజరు అయ్యి రూ.3000/- దరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలను తొలగించి సుందరమైన పార్క్ ఏర్పాట్లు





**బాపట్ల - నవభూమి :** వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు 17వ వార్డు భీమునిగుంటవాగు (త్రవ్వ కాలువ) వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర నుండి రైల్వే ట్రాక్ వరకు గల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి సుందరమైన పార్క్ ఏర్పాటుకు ఎమ్మెల్యే వారు ఆదేశాలు ఇచ్చియున్నారు.సదరు ఆదేశాలను అనుసరించి జె.సి.బి ద్వారా పిచ్చి మొక్కల తొలగింపును మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి దగ్గరుండి పరిశీలించారు.ఇప్పటి వరకు ఈ పిచ్చి మొక్కలు ఉండడం ద్వారా ప్రాణాంతకమైన విషసర్పాలు గృహాలలోకి రావడం ద్వారా భయభ్రాంతులకు గురయ్యేవారమని ఆ ప్రాంతవాసులు కమిషనర్‌కి చెప్పారు.అనంతరం కమీషనర్ మాట్లాడుతూ సుందరమైన పార్కు అభివృదికి అవసరమైన అంచనాలను వెంటనే తయారు చేయాలని మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్ కృష్ణారెడ్డిని ఆదేశించారు.వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

### హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలపై

# ఎన్జీవోలతో సమీక్ష



**అనంతపురం జూన్ 25 నవభూమి** ఉమ్మడి అనంతపురం మరియు ఉమ్మడి కర్నూలు జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల్లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రాంతీయ సమీక్షా సమావేశం 25 జూన్ 2025 నాడు అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ హోటల్లో జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె .నీలకంఠారెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థలు హెచ్ఐవి/ఎయిడ్స్ సుఖ వ్యాధులు నివారణలో హై రిస్క్ గ్రూపులు అయిన మహిళా సెక్స్ వర్కర్లకు, స్వలింగ సంపర్కులకు, ట్రాన్స్ జెండర్ లకు అందుతున్న సేవలు, నివారణా చర్యలపై సమీక్షించారు. హై రిస్క్ గ్రూపులతో పాటు వారి భాగస్వాముల మీద ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వారికి కూడా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయినట్లయితే సత్వరం ఏ ఆర్ టి కేంద్రాలలో చికిత్స ప్రారంభించాలని సూచించారు. వీరితో పాటుగా హెచ్ఐవి సంక్రమించే అవకాశం ఉన్న యువత, ఫ్యాక్టరీ కార్మికులు ఇతర వర్గాలను గుర్తించి వారికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని, హెచ్ఐవి ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో అవగాహన కల్పించడంతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రతి స్వచ్ఛంద సంస్థ సూక్ష్మ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అందుకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వాటికి సంబంధించిన రికార్డులు, ఆన్ లైన్ పోర్టల్ నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ ఏ సి ఎస్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా. కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అందించిన సేవల ఆధారంగా ప్రతి స్వచ్ఛంద సంస్థ కు గ్రేడింగ్ ఇవ్వటం జరుగుతుందని, గ్రేడింగ్ ప్రకారం వారికి నిధులు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. ఏపీ ఎస్ ఏ సీ ఎస్ డిప్యూటీ డైరెక్టర్ డా. శ్రీనివాస వర్మ, డబ్ల్యూ హెచ్ ఓ కన్సల్టెంట్ సుకుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా స్వచ్ఛంద సంస్థల పనితీరు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఈ.బి. దేవి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల




లెప్రసి, ఎయిడ్స్ , క్షయ నియంత్రణ అధికారులు డా. అనుపమ జేమ్స్, డా. భాస్కర్, డా. శారదా బాయి, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్లు వెంకట రత్నం, అలీ హైదర్ సూపర్ వైజర్ రమణ, సిబ్బంది మురళి, నారాయణ స్వామి, వైద్య, ఆరోగ్య శాఖ డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్.ఈ.ఓ గంగాధర్ అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రాజెక్టు డైరెక్టర్లు, ప్రాజెక్టు మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ పాఠశాలలో చేరే విధంగా

# చర్యలు చేపట్టాలి: కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం జూన్ 25.(నవభూమిప్రతినిధి)** అంగన్వాడి కేంద్రాలలో పూర్వపు ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలలో చేరి నమోదు అయ్యే విధంగా ఐసిడిఎస్, సిడిపివోలు ఎంఈఓలు పూర్తి సమన్వయం వహించి పిల్లలని స్కూళ్లలో చేర్పించాలని జిల్లా మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు మరియు విద్యా శాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అంగన్వాడీ నుండి ఒకటో తరగతిలో ప్రవేశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని దీనిలో భాగంగా అంగన్వాడీల నుండి ఒకటో తరగతి లో జాయిన్ అయ్యే ప్రతి ఒక్కరికి ఈ తల్లికి వందనం లబ్ధిని పొందేలా చూడాల్సిన బాధ్యత ఇరు శాఖలపై ఉంద న్నారు. ఈ కేవైసీ పెండింగ్ అంశాలపై డి ఎల్ డి వో లు ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన వారికి లబ్ధిని చేకూర్చాలన్నారు అంగన్వాడీల నుండి బయట కు వెళ్లేవారు ప్రీస్కూల్ నుంచి ఒకటో తరగతిలో జాయిన్ అయ్యే వారిని సమగ్రంగా గుర్తిస్తూ హేతుబద్ధంగా లబ్ధిని అందించేందుకు ఇరు శాఖలు సమగ్ర డేటాను రూపొందిస్తూ కీలక భూమిక పోషించాలని సూచించారు. అంగన్వాడీల నుండి ప్రీ స్కూలు నుండి బయ టకు వెళ్లినవారు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు లేదా ఇతర జిల్లాలు రాష్ట్రా లకు వెళ్లి జాయిన్ అవుతు న్నారా అనే కోణంలో విశ్లేషించి సమగ్ర డేటాను రూపొం దించి సమర్పిం చాలని ఆదేశించారు. ఇప్పటివరకు రెండో తరగతి నుండి పదవ తరగతి వరకు తల్లికి వందనం నిధులు జమ అయ్యాయని. జూలై 1 నుండి ఒకటో తరగతి లో జాయిన్ అయిన వారికి తల్లికి వందనం లబ్ధిని ప్రభుత్వం అందించ నుందన్నారు ఈ లోపుగా అని ప్రక్రియలు పూర్తిచేసి అర్హత పొందిన వారికి తల్లికి వందనం నిధులు జమ అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన తొమ్మిది కేటగిరీల పాఠశాలల నిర్వహణలో తరగతి గదుల సర్దుబాటు చర్య లను డీఈఓ సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఇఓ షేక్ సలీం భాష, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారులు జి సూర్య ప్రకాశం, సుబ్రహ్మణ్యం ఎంఈఓ లు సిడిపిఓలు పాల్గొన్నారు.

## బాపట్లలో ఎంపీడీవో కార్యాలయం నిర్మించాలి

### బిఎస్పి జిల్లా అధ్యక్షుడు గుదే రాజారావు




**బాపట్ల - నవభూమి :** గత ప్రభుత్వంలో కూల్చేసిన బాపట్ల మండలం ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుదే రాజారావు తెలిపారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కూల్చేసిన భవనానికి వచ్చిన ఇనుము కలప సామాగ్రి వివరాల లెక్కలు బహిరంగపరచాలన్నారు.కూటమి ప్రభుత్వానికి ఏడాది కాలం పూర్తయిన సంపద ఎలా సృష్టించాలో ఇంకా తెలియకపోవటం దురదృష్టకరమన్నారు.ఏడాదికి బాపట్ల మున్సిపాలిటీకి రూ.20 లక్షలు ఆదాయం వచ్చే నారా చంద్రబాబునాయుడు కళ్యాణ్ మండపాన్ని ఎంపీడీవో కార్యాలయంగా వినియోగించడం వలన ఆదాయం తగ్గిపోయిందన్నారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వెంటనే ఎంపీడీవో కార్యాలయాన్ని నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ట్రిపుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థుల ఎంపిక

**మద్రిపాడు, నవభూమి** మద్రిపాడు మండలం నుండి నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులు,కదిరి నాయుడు పల్లి ఉన్నత పాఠశాల చెందిన ఒక విద్యార్థి ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి మరియు ధనలక్ష్మి తెలియజేశారు.పదవ తరగతి ఫలితాలలో మండలంలో మొదటి ఐదు స్థానాలు సాధించిన నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన మహిత నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కు,లహరి,రమ్య,వెంకటమనోహర్,యశ్వంత్ ఇడుపులపాయ క్యాంపస్ కు,కదిరినాయడు పల్లి ఉన్నత పాఠశాల చెందిన శృతి ఒంగోలు క్యాంపస్ కు ఎంపికయ్యారు.నందవరం మోడల్ స్కూల్ చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ,పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ట్రిపుల్ ఐటీ కి ఎంపీక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర,పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహాయసహకారాలు అందిస్తున్న గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు ఓబుల్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,కేశవరెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.













# ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళిక లక్ష్యాల సాధనలో చిత్తశుద్ధితో పనిచేయాలి



**బాపట్ల - నవభూమి :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 2025 - 26 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళిక లక్ష్యాల సాధన లో మండల స్థాయి అధికారులు , మున్సిపల్ కమిషనర్ లు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లో ని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, బాపట్ల 2025- 26 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఒక ఇంటికి ఒక సుస్థిరమైన జీవనోపాధి లేదా పారిశ్రామికవేత్త ను తయారు చేసే విధంగా వార్షిక ప్రణాళిక తయారు చేయడమైనదని ఆయన తెలిపారు. జిల్లాలో 15 శాతం వృద్ధి లక్ష్యసాధన దిశగా పి4 కుటుంబ సభ్యుల, స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాదులను మెరుగుపరిచే దిశలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ శాఖలను సమన్వయం పరుచుకుంటూ లక్ష్యాలను నిర్దేశించటమైనదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను, అభివృద్ధి పదంలో నడిపేందుకు ధనికులు, పేదలను దత్త తీసుకొని అభివృద్ధిలోకి తీసుకొచ్చే కార్యక్రమం అని ఆయన అన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా, దత్తత తీసుకునే వారిని మార్గదర్శకులుగా పిలుస్తారని అన్నారు.జిల్లాలో 62 వేల 3 వందల 68 మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమైనదని తెలిపారు. మార్గదర్శకులుగా 3 వేల 5 వందల 24 మంది ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. 44 వేల మంది బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయడమైనదని తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా పి4 కార్యక్రమంలో భాగంగా పవన్ అనే వ్యక్తికి 51 వేలు ఆర్థిక సహాయం అందించారని ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలకు అందించిన సహాయాన్ని పి4 పోర్టల్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. పి.ఎం సూర్యఘర్ పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ సదుపాయం కల్పించాలని ఆదిశగా ఎంపీడీవోలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద ఒక్కొక్క యూనిట్ కు 2 లక్షల 10 వేలు ఖర్చు అవుతుందని, అందులో సబ్సిడీ కింద 78 వేల రూపాయలు లబ్ధిదారుకు అందుతుందని, లబ్ధిదారులు 20 వేల రూపాయలు జమ చేయాలని, బ్యాంకు రుణం లక్ష 12 వేలు అని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని ప్రతి స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అందజేసినట్లయితే వారికి ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ఆయన అన్నారు. ఎస్ హెచ్ జి గ్రూపులో 3 లక్షల 28 వేల మంది సభ్యులు బిసి, ఓసి కులాలకు చెందిన వారని అయన తెలిపారు. ఈ పథకాన్ని వారికి వర్తింపజేసినట్లయితే అనుకున్న వృద్ధి రేటు లక్ష్యాలను వేగంగా చేరుకోవచ్చు అని ఆయన తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు 3 కిలో వాట్ యూనిట్ ను అందజేయడానికి నిర్ధారించినట్లు తెలిపారు. 2025 - 26 సంవత్సరంనకు 47,500 మంది ఎస్ హెచ్ జి కుటుంబాలకు ఈ పథకం లక్ష్యంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ఎస్ హెచ్ జి గ్రూపులకు ఈ పథకం ద్వారా 371 కోట్ల రూపాయలు సబ్సిడీ కింద లభిస్తుందని ఆయన తెలిపారు. బ్యాంకు రుణం సంవత్సరానికి 950 కోట్లని తెలిపారు. ప్రతి మండలానికి నెలకు 1500 యూనిట్ల స్థాపనకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని ఆయన తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేని వారిపై అసహన వ్యక్తపరిచారు. ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ఈ పథక పురోగతిపై సమీక్షిస్తామని ఆయన తెలిపారు. లక్ష్యసాధనలో చివరి ముగ్గురు పై చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన జి ఎస్ డి పి శాత లక్ష్యం చేరుకోవడంలో ఈ ఒక్క పథకం బాగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంలో భాగంగా 8 వందల మంది వెండర్లను యాప్ లో నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. లబ్ధిదారుడు విక్రేతను నిర్ధారించుకున్న వెంటనే రుణం మొత్తం విక్రేత యొక్క బ్యాంక్ అకౌంట్ లో జమ కాబడుతుందని అన్నారు. 800 మంది విక్రేతలలో ఎక్కువమంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉండే విక్రేతలను ఏపీసీపీడీసీఎల్ ఎస్సీ ఆధ్వర్యంలో 20 మంది విక్రయతలను ఎంపిక చేయడమైనదని తెలిపారు. జిల్లాలోని విక్రేతలను ఎంచుకున్న యడల వారు అందుబాటులో ఉండి యూనిట్ స్థాపనను సకాలంలో పూర్తి చేస్తారని, భవిష్యత్తులో ఏమైనా సమస్యలు వచ్చిన ఎడల వారు త్వరగా స్పందించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకుగాను ఎంపీడీవోలు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగస్టు 15 లోపు 250 యూనిట్ల లక్ష్యాన్ని మొదట చేరుకున్న వారికి బంగారు పతకం, రెండవ స్థానం వారికి వెండి పతకం, మూడో స్థానం వారికి కాంస్య పతకం రాష్ట్ర మంత్రివర్యుల చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రంతో సత్కరిస్తామని ఆయన తెలిపారు.పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ పథక లబ్ధిదారులకు 35 శాతం, షెడ్ నెట్స్ కింద 50 శాతం సబ్సిడీ వస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకము అమలులో కుటుంబాలకు జీవనోపాధి, ఉద్యోగ కల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. స్టాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు 45 శాతం, బిసి, మైనారిటీల మహిళలకు 35% సబ్సిడీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతి బ్యాంకుకు ఇద్దరు లబ్ధిదారులకు రుణ మంజూరు లక్ష్యంగా ఇచ్చిందని తెలిపారు. బాపట్ల జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా అని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు మోటారు వాహనంలను కొనుగోలు చేసి,ప్రయాణాల కింద ఉపయోగించుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ పథకము కేవలం మహిళలకు మాత్రమే వర్తిస్తుందని, లబ్ధిదారుల వయసు 60 సంవత్సరములు లోపు 18 సంవత్సరాలు పైన ఉండాలని తెలిపారు. పశు గ్రాస సాగు లక్ష్యం ముఖ్యమంత్రి మదిలోని ఒక విశిష్ట అంశమని, ప్రతి



మండలంలో 500 ఎకరాలు పశుగ్రాస సాగుకు సేకరించాలని, ఈ భూములను సాగు చేయడానికి ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు సూచించారు. మునగ చెట్ల పెంపకం, ఎమ్మెస్ ఎం ఇ, కోళ్ల పెంపకం, పాల జంతువులు, గొర్రెల పెంపకం మొదలగు పథకాలలో ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు రుణ సదుపాయం కల్పించే దిశగా మండల స్థాయి అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ప్రతినెలా ఒకటో తేదీ మొదలుకొని నాలుగవ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఐదవ తేదీన పంపిణీ చేయబడని మొత్తమును బ్యాంకులకు చలాన్ రూపంలో జమ చేయాలని ఆయన తెలిపారు. ఆరవ తేదీ నుండి జమ చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, డిపిఓ ప్రభాకర్, ముఖ్య ప్రణాళిక అధికారి షాలేం రాజు, బాపట్ల డిఎల్డిఈఓ విజయలక్ష్మి, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, రేపల్లె డిఎల్డివో పద్మ, మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల స్థాయి అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్
గురువారం
26 , జూన్,2025

## హాస్టల్ ఎలా ఉంది?



**ఉండి, నవభూమి :** హాస్టల్ ఎలా ఉంది.. వసతులు బాగున్నాయా..? భోజనం, బుక్స్ సక్రమంగా అందుతున్నాయా.. అంటూ కలెక్టర్ నాగరాణి విద్యార్థు లను ఆరా తీశారు. ఉండి ఎస్సీ పేటలోని బాలికల హాస్టల్, బీసీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాల్లో పారిశుధ్యం పరిశీలించారు. విద్యార్థినులకు ప్రభుత్వం అందించే కాస్మొటిక్స్, తదితర సౌకర్యాలపై ప్రశ్నించారు. పాఠశాలకు మానకుండా వెళ్లాలని, ప్రతీ విద్యార్థి విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. వసతిగృహంలో ఐటీఐ విద్యార్థులను వారు చదువు తున్న ట్రేడ్ వివరాలు అడిగారు.అనంతరం ఉండిలో వారపు సంతను పరిశీలించారు. కూరగాయలు, విత్తనాల వ్యాపారులను కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట సంక్షే మ శాఖ అధికారులు, తహసీల్దారు, ఎంపీడీవో, ఇతర అధికారులు పాల్గొన్నారు.గృహ నిర్మాణాల్లో అలసత్వం వద్దు. గృహ నిర్మాణాల్లో అలసత్వం వద్దని, లక్ష్యంలో వెనకపడితే చర్యలు తప్పవని కలెక్టర్ నాగరాణి హెచ్చరించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి గృహ నిర్మాణ ప్రగతిపై మండలాల వారీగా అధికారులతో మంగళవారం సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాలు సాధించలేకపోతే సం బంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణాలలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లను తొలగించి, కొత్త వారిని నియమించుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. 15 రోజుల్లో లక్ష్యాన్ని పూర్తిచేసి నివేదికను సమర్పించాలన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ జి.పిచ్చయ్య, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# కేబినెట్ అనుమతులను వెంటనే రద్దు చేయాలి

**మాడుగుల జూన్ 26 నవభూమి** హైడ్రో పవర్ ప్లాంట్లు కు అనుమతులు ఇస్తు మంగళవారం కేబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం లో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా పెదకోట ఎరియాలో 1800 మేగవాట్లుకు, రైవాడ చింతలపూడి మారిక మద్య లో 900 సామర్థ్యంతో లూప్ పంప్ట్ డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అను మతులు మంజూరు చేసాయని తెలిపారు. ఏజెన్సీ,ప్రాంతాలలో–రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర మైన ప్రయత్నం చేయడం దారుణ మన్నారు చింతలపూడి మారిక గ్రామాలను కాలి చేయించే పని అదాని మనుషులు పూనుకున్నారని తెలిపారు దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతిఘటిస్తున్నా రని తెలిపారు.మరో ప్రక్కన రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ అమోదం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు పెదకోట ఎరియా లో 1,800 మేగవాట్లుకు రైవాడ మారికకు 900 మేగవాట్లు సామర్థ్యంతో అనుమతులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు, వేపాడ మండలం మారిక దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ శారదా నదిపైన ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం రైవాడ ఆయకట్టు రైతులకు విశాఖ ప్రజల త్రాగు నీటి అవసారాలుకు తీవ్రమైన విఘాతం కలిస్తుందని అగ్రహారం వ్యక్తం చేసారు, మరోవైపు 1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయని అన్నారు.ముఖ్యంగా పెసా చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసే కరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి.ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపు రేఖలు,సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు,కొత్త స్థిర నివాసుల గురించి సమాచారం,వారి తెగలపై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతి పాదిత పరిహారం వంటివి ఉండాలని తెలిపారు. అప్పుడు ఎంపిపి చట్ట బద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి.ఈ సంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి.వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి తెలిపారు. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్య వేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని అన్నారు ఎఫ్.ఆర్.ఏ నిర్దే శిస్తుంది. అంతే కాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు–జీవ వైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు




ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను పూర్తిగా దాటవేశారని తెలిపారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడ లేదన్నారు.దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్చ జరగలేదన్నారు.పార దర్శకత లేదని తెలిపారు ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశ పూర్వకంగా దీన్ని గోప్యంగా ఇన్నేళ్లు ఉంచి. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోక పోయిన,షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం.షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు.ఇప్పటికీ టి.ఎ.సి ని నియ మించలేదన్నారు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాన భ్రమనం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు భూసేకరణ సమస్యకు మించి,స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధార పడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని.విటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మద్య లో అదాని గ్రూపు సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయని దీన్ని మారిక గ్రామప్రజు సామాజిక ఆర్దిక సర్వే ను అడ్డు కున్నారని వారి స్పూర్తితో రైవాడ ఆయకట్టు రైతులు పోరాటానికి సిద్ధం కావాలని లెదంటె రైవాడ ఆయకట్టు భూములు పూర్తిగా బీడు బారి పోతాయని వెంకన్న స్పష్టం చేశారు.

## జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమి సిద్ధం

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**









**బాపట్ల – నవభూమి :** జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమి సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో జిల్లా కోర్టు భవన సముదాయానికి కావలసిన భూమి సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ సిసిఎల్ఏ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. కోర్టు నిర్మాణానికి పది ఎకరాల భూమి కావాలని న్యాయమూర్తి కోరినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న 2.80 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదేనన్నారు. భూమికి సంబంధించిన దస్త్రాన్ని సంబంధిత న్యాయమూర్తికి పంపుతామని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బాపట్ల జిల్లాలో 7,602 సి సి ఆర్ సి కార్డులు రైతులకు ఇచ్చామన్నారు. జిల్లా కోర్టుల నిర్మాణానికి అవసరమైన భూమిని న్యాయశాఖకు కేటాయించాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. వాటికి సంబంధించిన దస్త్రాలను తక్షణమే న్యాయశాఖకు బదలాయింపు చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. జాతీయ రహదారులకు భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ డి ఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ ట్రాఫిక్



**ఇచ్ఛాపురం, నవభూమి:–** ఇచ్ఛాపురం రైల్వే ఉత్తర కేబిన్ ఎల్‌సీ గేట్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే గేట్ వేశారంటే అరగంట ఆగాల్సిందే. రైలు రా కుండానే అరగంట ముందే గేట్ వేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని వాహనచోదకులు మం డిపడుతున్నారు. మంగళవారం ఎల్‌సీ గేటు వేసి సుమారుగా 40 నిమిషాల పాటు తీయకపోవడంతో వాహనాలు బారులుతీరాయి. దీంతో పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్లీయర్ చేయాల్సి వచ్చింది. సుమారు గా అర కిలోమీటర్లు వరకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. గేటు చాలా సమయం తీయకపోవడంతో స్కూల్స్‌కి, కళాశా లలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. కొంతమంది విద్యార్థులు సైకిళ్లను ఎత్తుకుని రైల్వే ట్రాక్ దాటారు. ఈ సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా రైల్లే అధికారులు సందించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## గోదాములున్నా.. ప్రయోజనమేదీ?

**నరసన్నపేట, నవభూమి:–** రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం లక్ష్యం నీరుగారుతోంది. జిల్లాలో 12 వ్యవసాయ మార్కెట్ యార్డు(ఏఎంసీ)ల పరిధిలో గోదాములు ఉన్నా.. ప్రయోజనం లేకపోతోంది. రైతులు పండించిన పంటకు మద్దతు ధర లభించేవరకూ గోదాముల్లో నిల్వ ఉంచుకోవచ్చు. గోదాములో నిల్వ ఉంచిన పంట విలువలో 75 శాతం డబ్బులను రైతులు రైతుబంధు పథకం ద్వారా రుణంగా తీసుకోవచ్చు. గరిష్ఠంగా రూ.లక్ష వరకూ రుణం పొందవచ్చు. మొదటి 3 నెలలు కాలానికి వడ్డీ వర్తించదు. ఆ తరువాత 5వేలకు 5శాతం, 10వేలకు 6శాతం, 15వేలకు 8శాతం, 50వేలు లోపు 10శాతం చొప్పున వడ్డీ చెల్లించాలి. కానీ జిల్లాలో మార్కెట్ కమిటీ పరిధిలో ఈ పథకం నామమాత్రంగా సాగుతోంది. కొన్ని మార్కెట్ యార్డుల్లో గత పాలకులు బినామీ పేర్లతో రుణాలు పొందినట్టు తెలుస్తోంది. అలాగే అవగాహన లేక ఈ గోదాముల్లో రైతులెవరూ పంటను నిల్వ చేసుకోని దుస్థితి నెలకొంది.జిల్లాలో ఇదీ పరిస్థితి జిల్లాలో నరసన్నపేట, శ్రీకాకుళం, ఆమదాలవలస, పొందూరు, కోటబొమ్మాళి, పాతపట్నం, హిరమండలం, ఇచ్ఛాపురం, కంచిలి, పలాస, జలుమూరు, ఎచ్చెర్లలో వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయి. 11 మార్కెట్ యార్డుల గోదాములు ఉన్నాయి. కొన్ని యార్డుల్లో గోదాములు నిరుపయోగంగా.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. జలుమూరు మార్కెట్ కమిటీకి సంబంధించి భవనాలను నిర్మించాల్సి ఉంది. కాగా.. పంటలను మార్కెట్ యార్డుల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం ఉన్నా.. అధికారులు అవగాహన కల్పించడం లేదు. దీంతో దళారీలు ఇచ్చిన ధరకు రైతులు పంటలను అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చింది. ఇటీవల రబీలో మొక్కజొన్న పంటకు మొక్కజొన్న ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్‌గా మారారు. దీంతో రైతులు తక్కువ ధరకు పంటను విక్రయించుకోవాల్సి వచ్చింది. అలాగే వరిలో సన్నరకాలకు కూడా దళారీలు తక్కువ ధరకే కొనుగోలు చేశారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

### రఘుకుల తిలక రారా పాట గాయకుని

## సన్మానించిన తాండ్ర సాంబశివరావు





**బాపట్ల – నవభూమి :** రఘుకుల తిలక రారా పాటతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన గాయకులు కొండలు స్వామి లాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరికీ పై ఉంది. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల ప్రాంతంలో ఒక సాధారణ ఆటో డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించి సాహిత్య రంగం పై తనకున్న మక్కువతో కఠోరమైన దీక్షను బూని సాదారణ గాయకునిగా తన ప్రయాణం మొదలు పెట్టి బుధవారం రఘుకుల తిలక రారా పాటతో ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యాన్ని పొంది తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేసిన సుప్రసిద్ధ గాయకులు పసుపులేటి కొండలు స్వామిని మాజీ సైనికుల ఆధ్వర్యంలో సన్మానించుకోవటం సంతోష దాయకం అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రఘుకుల తిలక రారా పాటతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన గాయకులు కొండలు స్వామి లాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పిలుపునిచ్చారు. ప్రతిభావంతులైన కొండలు స్వామి లాంటి వ్యక్తులను ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు చూడవచ్చు అని తెలియ జేసి ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని వ్యక్త పరిచారు. బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషారెడ్డి తో కలిసి సుప్రసిద్ధ గాయకులు పసుపులేటి కొండలు స్వామిని దుశ్శాలువా తో ను , పూలమాలలతో ను ఘనంగా సన్మానించి మరింత పేరు ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించి మనస్పూర్తిగా కోరుకుంటూ రఘుకుల తిలక రారా పాట ప్రాచుర్యానికి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం గాయకులు కొండలు స్వామి మాట్లాడుతూ, భారతీయులు అందరికీ రక్షణను ఇచ్చే విదంగా దేశ సేవ చేసిన మాజీ సైనికుల చేత సన్మానింపబడటం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలియ జేసి, తనను సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తో పాటు మాజీ సైనికులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జాయింట్ సెక్రటరీ పీతా సారథి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి, బాపట్ల అసోసియేషన్ సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, మునిపల్లె శ్రీనివాసరావు, రుక్మధర రావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## 26న నగరంలో, జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలి




**అనంతపురం, జూన్ 25 నవభూమి** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన నగరంలో, జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న ర్యాలీపై జిల్లా ఎస్పీ పి.జగదీష్, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవోలు, డిఎస్పీలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిఐలు, ఎస్సైలు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, తదితర అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన సాయంత్రం 04:30 గంటల నుంచి 05:30 గంటల వరకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యాలయంలో మరియు ప్రతి మండలంలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్లో కార్యక్రమం నిర్వహించాలని, ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు, పిడిలు, పిఈటిలు, తదితరులు ఫ్లకార్డులు, స్లొగన్స్ తో పాల్గొనాలన్నారు. గత ఏడాది కాలంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా వివరించాలన్నారు. ఈ రంగంలో గణనీయమైన కృషి చేసిన కార్యనిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, వాలంటీర్లను గుర్తించి మాట్లాడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ ప్రోగ్రాం తయారు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అని నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఈ ర్యాలీలను నిర్వహించాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ర్యాలీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీలో ఎన్సిసి, ఎన్ఎస్–ఎస్ వారు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ ర్యాలీల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

## సమస్యలపై ఇంజనీరింగ్ కార్మికుల బైక్ ర్యాలీ

**శ్రీకాకుళం నవభూమి:–** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మంగళవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఏడు రోడ్ల జంక్షన్ నుంచి హయాతీనగరం, డే అండ్ నైట్ కూడలి, పాలకొండ రోడ్డు, జీటీ రోడ్డు, రామలక్ష్మణ జంక్షన్ నుంచి ఉమెన్స్ కళాశాల మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.తిరుపతిరావు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం విధులను బహిష్కరించి 41 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు, వర్క్ ఇన్‌స్పెక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, డీపీవో, సెక్యూరిటీ సిబ్బంది, పార్కు వర్కర్స్, గ్యాంగ్ మజ్దూర్, వాటర్ వర్క్స్ కార్మికులు, ఎలక్ట్రికల్ వర్కర్స్, అటెండర్లు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత దాని విలువ ఎంతంటే



**విజయవాడ నవభూమి:–** నగరంలో ఇవాళ(బుధవారం) సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.15 లక్షలు విలువైన 200 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం నుంచి బెజవాడకు తీసుకువస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన విషయాలను విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు మీడియాకు వెల్లడించారు. విశాఖపట్నం ఏజెన్సీ నుంచి తమిళనాడుకు గంజాయి తీసుకువెళ్తున్నారని అన్నారు. ఒరిస్సా వద్ద తక్కువకు గంజాయి కొని, తమిళనాడులో ఎక్కువ అమ్ముతున్నారని చెప్పారు.గంజాయిను గూడ్స్ వాహనంలో తరలిస్తుండగా నాగరాజు, అనురాగన్ సెంద్రిసోలన్ అనే నిందితులను పట్టుకున్నామని చెప్పారు. గూడ్స్ వాహనం, కారుని నిందితుల దగ్గరి నుంచి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఏడాది 31 వేల వాహనాలు సీజ్ చేశామని, 141 నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల రవాణాను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇందులో ఎవరి పాత్ర ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. తరచూ వాహనాలు తనిఖీ చేసి పట్టుకుంటున్నామని అన్నారు.కాలేజ్, స్కూల్స్‌లో ఈగల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు. ఇటీవల %వీణపీూ% డ్రగ్స్‌ని కూడా పట్టుకున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులు గంజాయి తాగడాన్ని గుర్తించామని...వారిని మార్చే క్రమంలో డీ అడిక్షన్ చేయిస్తున్నామని చెప్పారు. గంజాయి కొనుగోలు చేసే కొన్ని విద్యాసంస్థలను గుర్తించామని చెప్పుకొచ్చారు. ఈగల్ టీంల ద్వారా వాటిని నియంత్రణ చేస్తామని అన్నారు. డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడం లో ప్రజలు పాత్ర కీలకమని చెప్పారు. గంజాయి వల్ల కలిగే నష్టాల గురించి అందరిలో చర్చ సాగాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై దృష్టి పెట్టి గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రణాళిక బద్దంగా గంజాయి నిరోధించేలా చర్యలు చేపడుతున్నామని సీపీ రాజశేఖర్ బాబు పేర్కొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**శ్రీకాకుళం నవభూమి:–** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ షాలెంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ వద్ద మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పాస్టర్ షాలెంరాజు మల్లెపూలు పెట్టుకున్న స్త్రీలు బజారు స్త్రీలంటూ చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజంలోని స్త్రీలందరినీ అవమానించడమేనని అన్నారు. సనాతన హిందూ సంప్రదాయంలో స్త్రీలకు అతి పవిత్రమైన పంచ మాంగల్యాలు అయిన పసుపు, కుంకుమ, మాంగల్యం, గాజులు, పువ్వులు ధరించడంపై నీచంగా, హేళనగా మాట్లాడడం క్షమించరాని విషయమని మండిపడ్డారు. అనంతరం వారు డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా మాతృమండలి ప్రముఖ్ వారణాశి, సంతోషి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, పి.ఢిల్లేశ్వరి, టి.రజని, జయలక్ష్మి, పి.శ్యామల, సీహెచ్ సరోజిని, ఆర్.చంద్రమ్మ, పి.సౌజన్య తదితరులు పాల్గొన్నారు.